

కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడుతున్న నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

- కలెక్టర్ డాక్టర్ జి.సృజన - జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని స్కానింగ్ సెంటర్లు గర్భస్థ పిండలింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే హాస్పిటల్, స్కానింగ్ సెంటర్ల పై ఆకస్మిక తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్ చేపట్టాలని కమిటీ సభ్యులకు సూచించారు. స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న యాజమాన్యాల వారిని సమావేశపరిచి వారికి అవగాహన కల్పించి అనంతరం తదుపరి ఆమోదం తెలియజేయాలని కలెక్టర్ కమిటీ మెంబర్లకు సూచించారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

సమాజంలో స్త్రీ, పురుషులు ఇద్దరు సమానమే అని లింగ వివక్ష ఉండకూడదని పేర్కొన్నారు. గర్భంలో ఉన్న పిండం, తల్లి ఆరోగ్య పరిస్థితిపై పరీక్ష కోసం స్కానింగ్ పరికరాలు వాడాల్సి ఉంటుందని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం ద్వారా భ్రూణ హత్యలను నివారించవచ్చు అని అన్నారు. భ్రూణ హత్యలతో భవిష్యత్తులో ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుందని తెలిపారు. గర్భస్థ పిండ లింగనిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్న స్కానింగ్ సెంటర్ల వారి రిజిస్ట్రేషన్ తొలగించడం, క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజలలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టంపై అవగాహన పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బి.భూపాల్ రెడ్డి, అడిషనల్ ఎస్‌పి టి.సర్కార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామగిడ్డయ్య, డాక్టర్ బాల మద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ టీచర్‌ను నియమించాలి

- కలెక్టరేట్ ఎదుట సిపిఎం నిరసన
- డిఇఒకు వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 18వ వార్డు జొహరాపురంలో అంబేద్కర్ మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూలులో సోషల్ టీచర్‌ను నియమించాలని సిపిఎం నగర కార్యదర్శి రాజశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు మారెళ్ళ రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట సిపిఎం ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం జొహరాపురం నాయకులు నాగరాజు అధ్యక్షతన జరిగిన ధర్నాలో పాల్గొన్న రాజశేఖర్, మారెళ్ళ రామాంజనేయులు మాట్లాడుతూ కర్నూలు కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలో ఉన్న జొహరాపురం అంబేద్కర్ మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో టీచర్ల కొరత ఉండడం కడు శోచనీయమని అన్నారు. గతంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులతో పాటు వచ్చి డిఇఒకు మా స్కూల్లో సోషల్ టీచర్ లేక పిల్లలు చదువులకు దూరం అవుతున్నారన్నారని వివరించారు. టెన్త్ క్లాస్ ఎగ్జామ్‌లో చాలా తక్కువ మంది పాసయ్యారన్నారు. సోషల్ టీచర్‌ను తక్షణమే నియమించాలని డిఇఒకు మొరపెట్టినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.. హై స్కూల్ కు ప్లేగ్రౌండ్ కూడా ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కేంద్రమైన కర్నూలు నగరంలోని ప్రభుత్వ పాఠశాలలో టీచర్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతూ ఉంటే గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థుల పరిస్థితి ఏ రకంగా ఉంటుందో ప్రజలు గమనించాలన్నారు. ధర్నా అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు సిపిఎం నాయకులు డిఇఒను కలిసి వినతి పత్రం అందజేశారు. తక్షణమే సోషల్ టీచర్‌ను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు మహమ్ముద్, ఆర్.కృష్ణ, జొహరాపురం నాయకులు దాసు, మద్దయ్య ,శ్యాంసోను, మాసూమ్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో

ప్రజల ఆరోగ్యం మెరుగు పడాలి

- స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ రవీంద్రారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జగనన్న సురక్షతో ప్రజల ఆరోగ్యం మెరుగుపడాలని స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రారెడ్డి సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చాంబర్‌లో మంగళవారం ఆయన ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డాక్టర్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఇతర శాఖల సమన్వయంతో ప్రజలకు వారి ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించాలన్నారు. క్యాంపెయిన్ తరహాలో ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా చికిత్సలు చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరచుటయే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. మొదటి విడతగా ఇంటింటి సర్వే చేసి ప్రజల జబ్బుల అవసరాలను అంచనా వేస్తూ, రెండవ విడతలో హెల్త్ క్యాంపులు పెట్టి వారి జబ్బులను బట్టి చికిత్స చేయాలన్నారు. అవసరాన్ని బట్టి ఉన్నత వైద్యానికి రెఫర్ చేయాలన్నారు. ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఇంటింటి సర్వేలో భాగంగా వాలంటీర్లు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు తెలియ పరచాలని అన్నారు. ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి, అంశాలు ఇంటింటి సర్వే చేసి జబ్బులు ఉన్న (ఎన్‌సిడి, సిడి) దీర్ఘకాలిక వ్యాధులు, అంటు వ్యాధుల వివరాలు సేకరించి మెడికల్ క్యాంపు ఉన్న చోటికి వారందరిని హాజరు పరుస్తారని అన్నారు. సర్వే అయిన తరువాత ఈ నెల 30వ తేది నుండి మెడికల్ క్యాంప్‌లు నిర్వహిస్తారని అన్నారు. మన జిల్లాలో ఒక్కో మండలానికి ఎంఆర్‌ఒ, ఎం డిఒ పర్యవేక్షణలో రెండు టీంలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ మెడికల్ క్యాంపులో ఎంబిబిఎస్ వైద్యులు ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు ఇద్దరు, అందులో భాగంగా ఒకరు లేడీ డాక్టర్ ఉండి సర్వేలో గుర్తించిన వ్యాధి గ్రస్తులను పరిశీలించి అవసరమైన పరీక్షలు జరిపి చికిత్స చేస్తారన్నారు. రోగుల అవసరాన్ని బట్టి తదుపరి చికిత్స కోసం ఉన్నత ప్రమాణాలు, సౌకర్యాలు కలిగిన హాస్పిటల్స్‌కు రెఫర్ చేసి చికిత్స చేయిస్తామని తెలిపారు. ప్రతి రోజు ప్రతి మండలంలో ఒక క్యాంప్ యుపిహెచ్‌సి, విహెచ్ సిలో జరుగుననీ పేర్కొన్నారు. ప్రతి మండలంలోనూ రోజుకి ఒక క్యాంప్ మాత్రమే ఉంటుందని మన జిల్లాలో మొత్తం 456 క్యాంపులు నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేశారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి.రామగిడ్డయ్య తెలిపారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆర్.మాధవి, డిఎల్ఎటిఒ డాక్టర్ భాస్కర్, డిఐఒ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఎఫ్‌డిపి నోడల్ ఆఫీసర్ డాక్టర్ బాలమురళికృష్ణ, ఎన్‌హెచ్ఎం సెక్షన్ డిపిఎంఒ డాక్టర్ ఉమా, డాక్టర్ భరత్, ఆర్‌బిఎస్‌కె సమన్వయకర్త హేమలత, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ బాస్కర్‌రెడ్డి, డెమో ప్రమీలాదేవి,డిపిఒ విజయ్ రాజు, ఎస్ఒ హేమసుందరం, సంబంధిత కార్యక్రమాల సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న నోడల్ అధికారి డాక్టర్ రవీంద్రారెడ్డి

ఓటర్ల జాబితా సర్వే పక్కాగా జరగాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

ఓటర్ల జాబితా సర్వేను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. మంగళవారం విజయవాడలో నుండి ఆయన జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కర్నూలు జిల్లాలో తీసుకున్న చర్యలను వివరిస్తూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో తొలగించి ఓటర్ల కు సంబంధించి పూర్తి స్థాయిలో పున:పరిశీలించామన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధుల నుండి వచ్చిన 57,370 ఫిర్యాదులను కూడా పరిష్కరించారు. ఫార్మ్-6కు సంబంధించి 65,846, ఫార్మ్-7కు సంబంధించి 46,912, ఫార్మ్-8 కు సంబంధించి 54,561 వచ్చాయని, వాటిని విచారణ కూడా చేశామన్నారు. రెండు రోజులలోపు వీటిని ఆన్‌లైన్‌లో అప్డేట్ చేస్తామన్నారు. పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్ కు సంబంధించి ఎఇఆర్‌ఒలు పరిశీంచామన్నారు. ఒకే ఇంట్లో పది మంది కంటే ఎక్కువగా ఓటర్లకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిశీలించి అప్‌డేట్ చేస్తామన్నారు. అనమొలీస్‌కు సంబంధించి 176 జంక్ క్యారెక్టర్స్ ఎంక్వైరీ చేశామన్నారు. అదే విధంగా మండల, జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహించామన్నారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నుండి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, డిఆర్‌ఒ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లిఖార్జునుడు, రమ, కర్నూలు ఆర్‌డిఒ హరిప్రసాద్, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

వక్కెర వాగు బ్రిడ్జి ఎత్తు పెంచాలి

- డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలోని కల్లూరు వక్కెర వాగుపై కొత్తగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రమాదాలను నివారించాలని డివైఎఫ్ఐ ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. ఎత్తు పెంచి చుట్టూ వరద రక్షణ గోడలు నిర్మించి, రాత్రి పూట కనిపించే విధంగా లైటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ ఐ, ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం వక్కెర వాగు దగ్గర సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, న్యూ సిటీ కార్యదర్శి ఎస్.హుస్సేన్‌బాష మాట్లాడుతూ కర్నూలు, కల్లూరు ప్రాంతాలను కలుపుతూ ప్రధానంగా ఈ బ్రిడ్జి రహదారి ఉందని, అయితే ఇది బ్రిటిష్ కాలం నాటి పురాతన బ్రిడ్జి అని తెలిపారు. దశాబ్దాలు గడుస్తున్నా ఈ బ్రిడ్జి రూపురేఖలు ఏమాత్రం మారడం లేదని అన్నారు. ఈ బ్రిడ్జిపై నుండి రోజు వేలమంది తిరుగుతున్నారని, పురాతన కాలం నాటి బ్రిడ్జి కావడం వలన కుంగిపోయే స్థాయికి వచ్చిందన్నారు. బ్రిడ్జి పైన రోడ్డు సరిగ్గా లేక రాత్రులు ప్రయాణించేవారు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రోజు ఎంతో మంది ప్రమాదాలకు గురవుతున్నారని, బ్రిడ్జి ఎత్తు తక్కువగా ఉండడం వలన వర్షా కాలంలో వక్కెరు వాగు ప్రవాహం ఎక్కువై నీరు బ్రిడ్జి పైన పొంగిపొర్లడం వలన ఈ ప్రాంత ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రోజు ఈ బ్రిడ్జిపై నుంచే ప్రయాణిస్తున్నా ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి కొత్త బ్రిడ్జిని ఏర్పాటు చేసి ఎత్తు పెంచి, చుట్టూ వరద రక్షణ గోడలను నిర్మించాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు కెఎస్ పద్మ, డివైఎఫ్ఐ జిల్లా నాయకురాలు శిరీష, నగర నాయకులు విక్రం, ఇమ్రాన్, వీరేష్, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ చేపడుతున్న ఐద్వా, డివైఎఫ్ఐ నాయకులు

ఫ్రెషర్స్ డే వేడుకల్లో కోర్ డీన్ పి.లింగేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు , విద్యార్థులు

నారాయణలో ఘనంగా ఫ్రెషర్స్‌డే సంబరాలు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలో నారాయణ (ఎన్120 బ్రాంచి) ఫ్రెషర్స్ డే సంబ రాలు రావూరి గార్డెన్ లో నిర్వహించారు. ఈ సంబరాల్లో గౌరవ అతిథిగా నారాయణ కళాశాల డీన్ పి.లింగేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లా డుతూ విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఇలా అన్ని రంగాల్లో రాణించి ప్రతిభ కనబరచాలని సూచించారు. అనంతరం జెఇఇ మెయిన్స్, టిఎస్ ఎంసెట్, ఇఎపిసెట్, జెఇఇ అడ్వాన్స్‌డ్, ఐపిఇ-23 ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు , ఐఐటి, ఎన్ఐటి, ఐటి కళాశాలలో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించి బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అల రించాయి. ఈ సందర్భంగా కళాశాల డీన్ సి.నరసింహరావు, ప్రిన్సిపల్ వేణు గోపాల్ రెడ్డి, డిజిఎం టి. గోవర్ధన్ రెడ్డి , అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జి. పుల్లయ్య ఇంజనీరింగు కళాశాలలకు యోగాలో వెండి పథకం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జి. పులయ్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఇ. ఉమేష్ గౌడ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి యోగాసన చాంపియన్షిప్-2023 లో పాల్గొని 21-25 వయస్సు కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించి రెండో స్థానంలో నిలిచి నేషనల్ పోటీలకు ఎంపిక అయ్యారు. 48వ రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు ఈసారి కర్నూల్ యోగ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలు కర్నూలులోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని 11 జిల్లాల నుంచి 520 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విజయాన్ని పొందిన విద్యార్థికి కళాశాలలో అభినందనసభ ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభలో చైర్మన్ జివిఎం.మోహన్ కుమార్ రెండో బహుమతి సాధించిన ఉమేష్ గౌడ్‌ను అభినందించారు. ఈ కళాశాలలో యోగా కార్యక్రమాలకు తన వంతు చేయూతనందిస్తానన్నారు. ఆధునిక సమాజంలో పనిఒత్తిడి దూరం చేసుకోవాలంటే యోగ ప్రతివారి దిన చర్యలో భాగంగా చేర్చుకోవాలన్నారు.

14న ఓర్వకల్లులో స్పందన

కర్నూలు కలెక్టరేట్ : మండలాల్లో జగనన్నకు చెబుదాం - స్పందన నిర్వహణ లో భాగంగా ఈ నెల14న ఓర్వకల్లు మండలంలో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఒక ప్రకటనలో తెలిపారు. పత్తికొండలో నిర్వహించాల్సిన జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని రద్దు చేశామని కలెక్టర్ తెలిపారు.

అధినేత విడుదలయ్యే వరకు ఆందోళనలు

ఉమ్మడి జిల్లా టిడిపి నాయకత్వం నిర్ణయం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

అధినేత చంద్రబాబునాయుడు విడుదల అయ్యేంత వరకు నిరసనలు, నిరాహార దీక్షలు కొనసాగించాలని టిడిపి ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకత్వం నిర్ణయించింది. ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ , అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు సమావేశమై భవిష్యత్ కార్యచరణ గురించి రాష్ట్ర పార్టీ ఇచ్చిన అజెండా అంశాలను చర్చించారు. తర్వాత నాయకులందరూ విస్తృత స్థాయి సమావేశం హాల్ కు చేరుకొని పార్టీ వ్యవ స్థాపకులు నందమూరు తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీబి టి నాయుడు అధ్యక్షతన కర్నూలు నగరంలోని మౌర్యా ఇన్, పరిణయ ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం నిర్వహించారు.సమావేశంలో హాజరైన నాయకులు మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని, రాష్ట్ర ప్రభుత్వం సిమోన్స్ సంస్థకు రాష్ట్ర వాటాగా చెల్లించింది కేవలం 10 శాతం మాత్రమే అంటే కేవలం జిఎస్‌టి కలుపుకొని రూ. 370 కోట్లు అప్పటి టిడిపి ప్రభుత్వం చెల్లించిందన్నారు. సిఐడి మాత్రం రూ.240 కోట్లు డిజైన్ టెక్ సంస్థకు చంద్రబాబు నాయుడు బదలాయించారని కేసు నమోదు చేసిం దన్నారు. ఇది అవాస్తవమని తెలిపారు. టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, నియోజకవర్గం పార్టీ ఇంచార్జీలు భూమా అఖిల ప్రియ (ఆళ్ళగడ్డ), బుడ్డా రాజశేఖర్ రెడ్డి (శ్రీశైలం), గౌరు వెంకట రెడ్డి (నందికొట్కూరు కో ఆర్డినేటర్), టిజి.భరత్ (కర్నూలు), గౌరు చరితా రెడ్డి (పాణ్యం), భూమ బ్రహ్మానంద రెడ్డి (నంద్యాల), బిసి.జనార్ధన్ రెడ్డి (బనగానపల్లె), ధర్మవరం సుబ్బా రెడ్డి (డోన్), కెఇ.శ్యాం (పత్తికొండ), ఆకెపోగు ప్రభాకర్ (కోడుమూరు), బివి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు), పి.తిక్కా రెడ్డి (మంత్రాలయం), కె.మీనాక్షి నాయుడు (ఆదోని), రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు విడుదల అయ్యేంత వరకు పార్టీ నిర్దే శించిన నిరాహార దీక్షల్లో మీ మీ పరిధిల్లో కొనసాగించాలని, ఈ అక్రమ అరెస్ట్ గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. సమావేశం అనంతరం మౌర్యా ఇన్ సర్కిల్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం రేపు నిర్వహించనున్న నిరాహార దీక్షలకు అనుమతి కోరుతూ పోలీసు ఉన్నాతాధికారులను కలిశారు

మాట్లాడుతున్న టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు బిటి.నాయుడు

జెమ్‌కేర్ కామినేని హాస్పిటల్ హెల్త్ ప్యాకేజీ విడుదల

ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
ఎండి డాక్టర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ చేతులమీదుగా జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ వైద్యులు హెల్త్ చెకప్ ప్యాకేజీని మంగళవారం విడుదల చేసారు. ఎస్‌పి జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ జెమ్‌కేర్ కామినేని హాస్పిటల్ వారు అందించే సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ఈ ప్యాకేజీ పట్ల హర్షం వ్యక్తం చేశారు. హాస్పిటల్ ఎండి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే సరైన పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు తీసుకోవడం మంచిదన్నారు. అనారోగ్యం వచ్చిన తర్వాత బాధపడడం కంటే ముందస్తుగానే జాగ్రత్తలతో సంవత్సరానికి ఒక్కసారైనా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఉత్తమని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవాలన్నారు. కర్నూలు ప్రజలకొరకు హెల్త్ చెకప్ ప్యాకేజీని విడుదల చేశామన్నారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుత కాలంలో కొలెస్ట్రాల్ రక్తపోటు అనేవి ప్రధాన సమస్యగా మారిపోయాయన్నారు. కాబట్టి తప్పకుండా బ్లడ్‌షుగర్ టెస్ట్ చేయించుకోవాలన్నారు. మహిళల్లో నెలసరి రుతుస్రావం వల్ల హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటుందన్నారు. అందుకు తక్కువ తగిన పోషకాహారం తీసుకోకపోవడం కూడా ఒక కారణమన్నారు. ఐరన్ తో పాటు శరీరంలో ఐరన్స్ స్టోరేజీని తెలిపే సిరం ఫెరిటిన్ మహిళలు చేయించుకోవాల్సిన ముఖ్యమైన పరీక్షలన్నారు. విటమిన్ డి, బి 12 కూడా ముఖ్యమైనదన్నారు. ప్రస్తుత కాలంలో మహిళల్లో థైరాయిడ్ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని, అటువంటి వారు టిఎస్ హెచ్ టెస్ట్ కూడా చేయించుకోవాలన్నారు. అలాగే ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, పోస్ట్ లంచ్, హెచ్‌బిఎ వన్ సి టెస్ట్ చేయించుకోవడం ద్వారా మధుమేహం అదుపులో ఉంచవచ్చన్నారు. 40 ఏళ్లు పై బడిన వారు కిడ్నీ ఫంక్షన్ టెస్ట్ కెఎఫ్‌టి , లివర్ ఫంక్షన్ టెస్ట్ ఎల్ఎఫ్‌టి, ఇసిజి, టుడి ఎకో, ఛాతీ ఎక్స్ రే, కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ డాక్టర్ గణేష్ మాట్లాడుతూ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ వారు సరసమైన ధరలతో ఈ ప్యాకేజీని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్ర (కార్డియాలజిస్ట్), జనరల్ మేనేజర్ నదీమ్ పాల్గొన్నారు.

హెల్త్ ప్యాకేజీని విడుదల చేస్తున్న ఎస్‌పి జి.కృష్ణకాంత్ , ఎడి డాక్టర్ చంద్రశేఖర్

కర్నూలు మోడల్‌స్కూల్ ప్రెషర్స్ డేలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

విద్య వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట : హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తోందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్ ఖాన్ అన్నారు. టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే ఉత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్యకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాల రూపు రేఖలు మారుస్తూ, విద్యా దీవెన, వసతి దీవెన, స్కూల్ విద్యార్థులకు యూనిఫాం, గోరుముద్దలాంటి ఎన్నో పథకాలను అందిస్తున్నారని అన్నారు. టౌన్ మోడల్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఇప్పుడు మంచి స్థాయిలో ఉన్నారని అన్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఐఐటిలో సీటు సాధించిన వారికి, జగనన్న అణిముత్యాలులో అవార్డు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఎమ్మెల్యేను కళాశాల ఉపాధ్యాయులు శాలువా బొకేలతో సత్కరించారు. ఎమ్మెల్యే కళాశాల లెక్చలర్లకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కెవి. సుబ్బా రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సుంకన్న, చెన్నయ్య, కళాశాల లెక్చలర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

చెత్తషెడ్ల బిల్లులపై సర్పంచుల ఆగ్రహం

ప్రజాశక్తి- సి బెళగల్

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బొంతల మునెప్ప అధ్యక్షతన అధికారులతో మంగళవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఇక్కడే ఆయా శాఖాధికారులు ఆయా నివేదికలతో మాట్లాడగా ఉపాధి ఎపిఒ నివేదికల వేళ సర్పంచులు మండిపాటుకు గురయ్యారు. చెత్త షెడ్ల బిల్లులు రాక అవస్థలుపడుతున్నామని, ఇక్కడే ఉపాధి నిధులు అనేకం మళ్లిస్తున్నారే తప్ప మాకు చేసిందేమి లేదని వాపోయారు. అసంపూర్తిగా ఉన్న షెడ్లకు బిల్లు ఇచ్చి సంపూర్తి చేసుకోవాల్సింది పోయి సర్పంచులకు చెప్పకుండా వేరే గుత్తేదారులను వెతుక్కోవడం ఏంటని ప్రశ్నించారు. ఇటు బిల్లులు రాక అటు సర్పంచులకు సముచితస్థానం లేక ప్రజాస్వామ్యం అంతా ఉత్తిదేనా అంటూ ఆగ్రహం వ్యక్తం తెలిపార

ఈరన్న సన్నిధిలో బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీనరసింహా ఉరుకుంద ఈరన్న స్వామిని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం ఆయన పుణ్యక్షేత్రానికి చేరుకోవడంతో పాలకమండలి సభ్యులు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయ సూపరింటెండెంట్లు రామ్మోహన్, వెంకటేష్, మల్లికార్జున, ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలువాతో, పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి దేవాలయ అధికారులతో అభివృద్ధి పనులపై చర్చించారు. రాజగోపురం నిర్మాణ పనులు, గోపురాలపై కలషాల ఏర్పాటు పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని అడిగి తెలుసుకున్నారు. కార్తీక మాసంలో పనులు పూర్తి చేసి ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తామని అధ్యక్షులు నాగరాజు గౌడ్, దేవాలయ అధికారులు వివరించారు. పాలకమండలి సభ్యులు, దేవాలయ ఉప ప్రధాన అర్చకులు మహాదేవ స్వామి, ముఖ్య అర్చకులు శివన్న స్వామి, అర్చకులు నాగరాజు స్వామి, లోకరాజు స్వామి పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

బాబు అరెస్టు వార్త విని
బూత్ కన్వీనర్ ఈరన్న మృతి
- కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు వార్త విని మండలంలోని అల్వాల గ్రామానికి చెందిన ఆరెకంటి ఈరన్న మృతి చెందారు. ఈరన్న టిడిపి బూత్ కన్వీనర్‌గా పని చేస్తున్నారు. గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో కర్నూలులోని అమీలియో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా చంద్రబాబు అరెస్టు వార్తను తన సెల్ ఫోన్‌లో చూస్తూ ఉద్వేగంతో గుండె నొప్పికి గురయ్యారు. అక్కడి వైద్యులు చికిత్స అందించినా కోలుకోలేక మృతి చెందారు. మంగళవారం అల్వాల గ్రామంలోని మృతుని నివాసానికి మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వరరెడ్డి చేరుకొని ఈరన్న మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై టిడిపి జెండా కప్పి నివాళులర్పించారు. టిడిపి నాయకులు అల్వాల సర్పంచి బాష, నజీర్ సాహెబ్, బేతాళ బడే సాబ్, తిరుపతయ్య నాయుడు, రమేష్ నాయుడు, లడ్డు బాష, డ్రైవర్ నరసన్న పాల్గొన్నారు.

ఈరన్న మృతదేహాన్ని సందర్శిస్తున్న బీవీ

ప్రజాదరణను ఓర్వలేకనే అక్రమ కేసులు
- టిడిపి ఇన్‌ఛార్జి కోట్ల సుజాతమ్మ

ప్రజాశక్తి-ఆలూరు

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే అక్రమంగా కేసులు అరెస్టు చేయించారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి కోట్ల సుజాతమ్మ విమర్శించారు. మంగళవారం ఆలూరు పాతబస్టాండ్‌లో ఏర్పాటు చేసిన నిరాహార దీక్షల్లో ఆమె మాట్లాడారు. జగన్ రెడ్డి అధికారం పోతే శాశ్వతంగా జైలులో ఉండాల్సి వస్తుందనే భయంతోనే స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, మంత్రుల అరాచకాలు, అక్రమాలను ప్రజల ముందు ఉంచుతున్నందుకు కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబును అరెస్టు చేయించారని విమర్శించారు. టిడిపి రాష్ట్ర నాయకులు నారాయణ రెడ్డి, నారాయణ, జిల్లా నాయకులు నరసప్ప, నాగరాజు, కొమ్ము రామాంజి, సురేందర్, మండల కన్వీనర్లు అశోక్ యాదవ్, షేక్షావలీ, సర్పంచి ఎల్లప్ప, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, ముద్ద రంగ, గూళ్యం రామాంజినేయులు, అరికేర అంజనేయ్య, సులవాయి రాఘవేంద్ర, వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్లు, మసాల జగన్, శివ, రాము యాదవ్, రాజు కుమార్ పాల్గొన్నారు.

నిరాహార దీక్షలో మాట్లాడుతున్న కోట్ల సుజాతమ్మ

నిర్బంధించి విధుల నిర్వహణ
- రాత్రి వరకు విధులు నిర్వర్తించిన బిఎల్‌ఒలు

ప్రజాశక్తి - ఆదోని

హాలులో నిర్బంధించి బలవంతంగా విధులు నిర్వర్తించేలా ఆదోని ఎన్నికల అధికారులు వ్యవహరిస్తున్నారని, దీనివల్ల మానసిక ఇబ్బందులకు గురవుతున్నామని ఎన్నికల బూత్ లెవెల్ అధికారులు వాపోతున్నారు. నియోజకవర్గంలో సుమారు 256 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. బూత్‌ల వారీగా మార్పులు, చేర్పులు, డెత్, వలస వెళ్లిన వారి వివరాలు ఆగస్టు 22 వరకు ఇంటింటికీ తిరిగి అధికారులకు ఇచ్చామన్నారు. ఇంకా అభ్యంతరాలు ఉన్నాయని, మళ్లీ సర్వే చేయాలంటూ హుకుం జారీ చేయడం ఏమిటని అధికారుల తీరుపై మండి పడుతున్నారు.

రాత్రి 10 గంటల వరకు విధులు

నియోజకవర్గంలోని ఓటరు జాబితాలో ఇంకా 10 వేల ఓట్లు బోగస్ ఉన్నాయని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు వచ్చాయని, అధికారులు తమతో సోమవారం రాత్రి వరకు బలవంతంగా విధులు నిర్వర్తించేలా కఠినంగా వ్యవహరించారని మహిళా బిఎల్‌ఒలు వాపోయారు. ఆదోని మున్సిపల్ కార్యాలయంలోని మీటింగ్ హాలులో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, తహశీల్దార్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. సాయంత్రం ప్రారంభమైన సమావేశం రాత్రి 10 గంటలైనా ముగియకపోవడంతో పిల్లలున్న తల్లులు తల్లడిల్లి పోయారు. కార్యాలయానికి తాళమేసి పని ముగిసే వరకు ఎవరూ వెళ్లరాదంటూ తహశీల్దార్ చెప్పడంతో అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ విధులు నిర్వర్తించాల్సి వచ్చిందని మహిళా ఉద్యోగులు వాపోయారు. జాబితాలో డబుల్ ఓటర్లు, మృతి చెందిన వారి వివరాలు కన్ఫామ్ చేసి తొలగించి ఇవ్వాలని ఇబ్బంది పెట్టడంతో వారిని ప్రశ్నించలేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. అంత అత్యవసరమైతే డ్యూటీ టైంలో ఎన్నికల విధులు చేయించుకోవాలని పేర్కొంటున్నారు. సచివాలయ ఉద్యోగులు విధులు ముగిసిన అనంతరం మళ్లీ బిఎల్‌ఒలుగా తరచుగా సమావేశాలు నిర్వహించడం వల్ల తాము మానసిక ఆందోళన గురవుతున్నామని వాపోతున్నారు. అధికారులు ఇన్ టైంలో తమతో బిఎల్ఓ డ్యూటీ చేయించుకోవాలని నిలదీస్తున్నారు. బిఎల్‌ఒలుగా సచివాలయ ఉద్యోగులను తీసుకునే క్రమంలో చివరిగా ఉన్నా.. కేవలం వారినే తీసుకున్నారు. ఒక వైపు సచివాలయంలో పింఛను పనులు, వివిధ రకాల సంక్షేమ పథకాల పనులు, నవరత్నాల పనులు అన్నీ సరైన సమయంలో పూర్తి చేయాలని హుకుం జారీ చేస్తున్నారు. రెండూ చేయలేక అధికారులు అనారోగ్యం పాలవుతున్నారు.

ఉపాధి కల్పనకే జాబ్ మేళా
- ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి
- 'రావుస్'లో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణ, గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతోనే పట్టణంలోని రావుస్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వంచినట్లు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. మంగళవారం రావుస్ కళాశాల, ఎపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అధ్యక్షతన మెగా జాబ్ మేళా నిర్వహించారు. మెగా జాబ్ మేళాకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, జడ్‌పి ఛైర్మన్ పాపిరెడ్డి, కర్నూలు మేయర్ బివై.రామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రావుస్ కళాశాల సిఇఒ తిరుమలరెడ్డి మాట్లాడారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 25 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. సుమారు 695 మంది నిరుద్యోగ యువత హాజరైనట్లు చెప్పారు. వారిలో వివిధ కంపెనీలకు 260 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు విద్యతో పాటు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో వివిధ కంపెనీలను ఆహ్వానించి అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ... ప్రతి పేద విద్యార్థీ ఉద్యోగం పొందాలని ప్రభుత్వం ముందుకు వెళ్తోందని తెలిపారు. వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ రఘు, డీఎస్పీ సీతారామయ్య, తహశీల్దార్ ఆంజనేయులు, డిఆర్‌డిఎ పీడీ నాగ లీల, ఎపి నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ జిల్లా అధికారి శ్రీకాంత్ రెడ్డి, రావుస్ డిగ్రీ కళాశాల సొసైటీ ప్రెసిడెంట్ బూదూరు రామలక్ష్మమ్మ, కళాశాల సిఇఒ సుజనా రెడ్డి పాల్గొన్నారు.

జాబ్ మేళానుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి
- సిఐ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - హోళగుంద

వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులకు, ప్రజలకు సూచించారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎవరికీ ఇబ్బంది కలుగకూడదన్నారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా పోలీసులు అనుమతి తీసుకోవాలని సూచించారు. విగ్రహాలను ఏర్పాటు సమయం, నిమజ్జన సమయాలను విగ్రహాల ఏర్పాటుకు అనుమతి కోరే పత్రాల్లో పొందుపరచాలని తెలిపారు. పోలీసుల సూచనలను అతిక్రమించినా, పాటించకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ వెంకటేశ్వర్లు

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT KURNOOL
E.P.No.159/2022 IN Dispute No. ARC/KNL/358/2019

Between :
M/s Margadarsi Chit Fund (P), Ltd Kurnool. ...Decreeholder
V/s
P.Venkateswarlu & Others. ...JDR's
JDR 1) P.Venkateswarlu S/o P.Krishnudu a/a 42 years, School Asst in Bio-Science, Z.P.H.S. P.R.Palli (V), Peapully (M), Nandyal Dist. H.No.77-41-42, Eswarappa Nagar, Kallur, Kurnool.

JUDGEMENT DEBTOR NO.1 కు RULE - 66 NOTICE

పై దావా నందు DHR కంపెనీ తన బాకీ మొత్తమున్దు రాబట్టు కొనట అమలు అర్జీని దాఖలు చేసి నోటీసు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనందు పై కోర్టు వారు ఈ నోటీసు ద్వారా మీకు తెలియ పరచడము జరిగినది. కావున మీరు అనగా JDR 1 తేది 20-09-2023 ఉదయము 10.30 గంటలకు పై కోర్టులో స్వయముగా గాని, వకీలు ద్వారా గాని, హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తగు ఋజువులతో తెలుపుకొనవలెను. లేని యెడల మీపరోక్షము నందు విచారించి తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులమేరకు)
వాయిదా తేది : 20-09-2023

DHR పరం న్యాయవాది
YAGNAMOORTHY KESHAV CHANDRA
ADVOCATE, KURNOOL.
CELL NO.9949696457

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR : KURNOOL
DISPUTE NO : ARC/KNL/211/2022

Betwen:
M/s Margadarsi chit fund Pvt.Ltd.Kurnool. ...Disputant
and
S.Rangaswamy Naik & Others. ...Respondants

NOTICE TO OPPONENTS 1 to 4

1) S.Rangaswamy Naik, S/o S.Bheema Naik, a/a 36 yers, H.No.3/5 Pendliman Thanda (V), Chakkralla (Post), Tuggali (M), Pattikonda (M), Kurnool (Dt).
2) S.Konda Naik, S/o S.Bheema Naik, a/a 32 years, H.No.3/5, Pendliman Thanda (V), Chakkralla (Post), Pattikonda (M), Kurnool (Dt).
3) S.Nenavath Lokya Naik, S/o S.N Bilya Naik, 37 years, H.No.3/1, Marri Man Thanda (V), Chakkralla (Post), Pattikonda (M), Kurnool (Dt).
4) G.ranga Naik S/o G.Thippe Naik, a/a 42 year, H.No.3/63, Pendliman Thanda (V), Chakkralla (Post), Pattikonda (M), Kurnool (Dt).

పై దావా నందు Disputant కంపెనీ వారు వారికి రావలసిని బాకీ మొత్తము Rs.64,920/- అసలు మరియు ఖర్చులు, వద్ద రాబట్టు కొనటకు గాను పైన దాఖలు చేసిన Dispute 1 to 7 వరకు Opponents అయిన మీరు తేది:22/9/23 ఉదయం 10:30 గం॥లకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 22/9/23

By Order of the Deputy Registrar of chits/Arbitrator, Kurnool.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) KURNOOL.
DISPUTE No.DRA/CFS/55/2023

Between:-
MAHODHARA CHIT FUNDS PVT LTD, Rep by its Foreman, G.Venkata Ramana. ... DISPUTENT
-Vs-
S.Shafi Ahammed ... OPPONENTS

NOTICE TO OPPONENTS

S.Shafi Ahamad S/o Shaik Abdul Rashed, Muslim, H.No.15-186-B-4, Chinnatekur Village,Kallur Mandal, Kurnool city, He is give surety his own property to Martigage Disputant's, Mahodra chit funds Pvt.ltd.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.3,14,700/- against you are hereby summoned /notice to appear in this Hon'ble Court of Deputy Registrar of Chits in person on the 22-09-2023 at O/o District Registrar, Registration & Stamps dept., Abbas Nagar, Kurnool at 11.00 A.M. to answer the aforesaid claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS KURNOOL

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) KURNOOL.
DISPUTE No.DRA/CFS/56/2023

Between:-
MAHODHARA CHIT FUNDS PVT LTD, Rep by its Foreman, G.Venkata Ramana. ... DISPUTENT
-Vs-
S.Shafi Ahamad and Others ... OPPONENTS

NOTICE TO OPPONENTS 1 TO 3

1. S.Shafi Ahamad S/o Shaik Abdul Rashed, Muslim,H.No.15-186-B-4, Chinnatekur village,Kallur Mandal, Kurnool Dist. A.P.
2. K.Venkata Ramana Rao S/o K.Swamy Rao, H.No.1/219-A, Chinnatekur Village, Kallur Mandal, Kurnool Dist. A.P.
3. K.Sudhalakshmi S/o K.Sreedher Rao, Hindu, H.No.70-20A,Krishna Nagar, Kurnool city.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.1,33,750/- against you are hereby summoned /notice to appear in this Hon'ble Court of Deputy Registrar of Chits in person on the 22-09-2023 at O/o District Registrar, Registration & Stamps dept., Abbas Nagar, Kurnool at 11.00 A.M. to answer the aforesaid claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS KURNOOL

టిడిపి మద్దతుదారులు అప్రమత్తంగా ఉండాలి
- టిడిపి తాలూకా క్లస్టర్ ఇన్‌ఛార్జి మాధవ రావు

ప్రజాశక్తి - నందవరం

అధికారుల పేరుతో కొంతమంది వైసిపి మద్దతు దారులు బోగస్ ఓట్లు తీసేస్తారని, టిడిపి మద్దతుదారుల ఓట్లు తీసేసే అవకాశం ఉందని, టిడిపి నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని టిడిపి తాలూకా క్లస్టర్ ఇన్‌ఛార్జి మాధవరావు దేశాయి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుతో టిడిపి నాయకులు, కార్యకర్తలు ధర్నాలు, దీక్షలతో బయట తిరుగుతున్నారని తెలిపారు. అదే అదునుగా భావించి కొంతమంది వైసిపి మద్దతుదారులు టిడిపి మద్దతు దారుల ఓట్లను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. ఎవరైనా కొత్త వారు గ్రామాల్లోకి వచ్చి ఓటర్లను తనిఖీ చేయాలని చూస్తే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. టిడిపి నాయకులు అప్రమత్తంగా ఉండి, అనుమానం వచ్చిన అధికారిపై వెంటనే స్థానిక ఎన్నికల అధికారైన తహశీల్దార్, లేదా జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు.

అధికారిని ప్రశ్నిస్తున్న మాధవ రావు దేశాయి

మృతుల కుటుంబాలకు టిడిపి పరామర్శ

నందవరంలో అనారోగ్యంతో మృతి చెందిన కోటికల్ మాబు సాబ్, హోటల్ చాంద్ కుటుంబాలను టిడిపి నాయకులు మాధవరావు దేశాయి, దేశాయి నెట్‌వర్క్ అధినేత గురురాజ్ దేశాయి వేర్వేరుగా వెళ్లి పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబానికి సానుభూతిని తెలిపి, కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

13 నుంచి నిరసనగా దీక్షలు : తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన నేపథ్యంలో నిరసన దీక్షలు చేపడుతున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులకు మాట్లాడారు. టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 13 నుంచి నియోజకవర్గంలోని 4 మండలాల అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో వారి వారి మండలాల్లో రోజూ 500 మందికి తగ్గకుండా రిలే నిరాహారదీక్షలు చేపట్టాలని సూచించారు. 13, 14, 15, 16న కౌతాళం, మంత్రాలయం, పెద్దకడబూరు, కోసిగి మండలాల్లో ప్రతి క్లస్టర్‌కు 170 మంది చొప్పున 500 మందికి తగ్గకుండా చూడాలన్నారు. రోజూ మండల నాయకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, యూనిట్ ఇన్‌ఛార్జీలు, టిడిపి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అవినీతికి పాల్పడినందుకే జైలుకు చంద్రబాబు
- ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్

ప్రజాశక్తి - చిప్పగిరి

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడినందుకే జైలుకెళ్లారని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. మంగళవారం కసాపురం ఆంజనేయ స్వామి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి వస్తుండగా, చిప్పగిరిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయుడు అవినీతి, అక్రమాల్లో ఇడి నోటీసులు జారీ చేసిందని తెలిపారు. ఇడి నోటీసులతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎలాంటి సంబంధమూ లేదన్నారు. 2017లో పుణెలో జిఎస్‌టి తనిఖీల్లో భాగంగా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు రుజువులు తేలాయని తెలిపారు. 2019లో అవినీతి బయటపడిందన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పారు. చంద్రబాబు నాయుడు అరెస్టు చేశారని, 14 రోజులు రిమాండ్ కూడా విధించారని తెలిపారు. చంద్రబాబు నాయుడుపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుట్రపన్ని అక్రమ కేసుల్లో ఇరికించారని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్సీ మధుసూదన్ రెడ్డి సమాధానమిస్తూ... అభివృద్ధిని చూసి ఓర్వలేక టిడిపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారని, ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకోబోమని చెప్పారు. ఎవరు ఎలాంటి వారో ప్రజలకు బాగా తెలుసన్నారు. 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. చిప్పగిరి మాజీ ఎంపిటిసి బర్మే మల్లికార్జున, ఆదోని మార్కెట్ వ్యాపారి రవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మధుసూదన్

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR : KURNOOL
DISPUTE NO : ARC/KNL/192/2022

Betwen:
M/s Margadarsi chit fund Pvt.Ltd.Kurnool. ...Disputant
and
B.Muralidhar Goud & Others. ...Opponents

NOTICE TO OPPONENTS 1 to 7

1) B.Muralidhar Goud, S/o B.Raman Goud a/a 46 years, H.No.91/4-42-2A, Plot No.91, Gayatri Nilayam, Balaji Complex, Kurnool.
2) G.Ramanjineulu S/o G.Ramanna, a/a 38 years, H.No.7-12, Sanjeeva Reddy Nagar, Paipadu (V), Waddepalli (M), Jogulamba Gadwal Dist, Telangana.
3) P.Hanumanta Reddy, S/o P.Laxmikantha Reddy, a/a 42 years, H.no.8-86-, Near Anjaneyaswamy temple, Ieeza (P), Jogulamba Gadwal Dist.
4) Ushanna S/o Sheshanna a/a 52 years, H.No. 91/4-35-91-4, Vijayalaxmi Nagar, Santosh Nagar, Kurnool.
5) K.Maheswar S/o K.Rangaiah a/a 47 years, H.No.96/3-35-194, Vijayalakshmi Nagar, Santosh Nagar, Kurnool.
6) K.Nagarjuna Goud, S/o K.Tirupataiah a/a 38 years, Flat No. 22, Mary Gold Heights, Stantanpuram, Kurnool.
7) S.Sardar Miah, S/o S.Bashumiah a/a 48 years, H.No.91/4-9-1-B-1, Balaji Nagar, Kurnool.

పై దావా నందు Disputant కంపెనీ వారు వారికి రావలసిని బాకీ మొత్తము Rs.8,98,270 అసలు మరియు ఖర్చులు, వద్ద రాబట్టు కొనటకు గాను పైన దాఖలు చేసిన Dispute 1 to 7 వరకు Opponents అయిన మీరు తేది : 22/9/23 ఉదయం 10:30 గం॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 22/9/23

By Order of the Deputy Registrar of chits/Arbitrator, Kurnool.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT : KURNOOL.
Dispute No. ARC/KNL : 210/2022

Between :
M/s. Margadarsi Chit Fund (P) Ltd., Kurnool. ... Disputant
and
S. Konda Naik & Others ..... Opponents

Notice to Opponents 1 to 4

1. Sugali Konda Naik S/o. S. Bheema Naik a/a-32 years H.No. 3/5, Pedlimanu Thanda (V), Chakkaralla (P), Pattikonda (M) Kurnool (Dt)
2. Gunduraо Ranga Naik, S/o. G. Thippe Naik, a/a-42 years H.No. 3/63, Pendlimanu Thanda (V), Chakkaralla (P), Pattikonda (M), Kurnool (Dt)
3. Sugali Venkatesh Naik S/o. S. Ramudu Naik, a/a-33 years, Pendlimanu Thada (V), Chakkralla (P), Pattikonda (M), Kurnool (Dt)
4. Nagari Rama Naidu S/o. N.Ramudu a/a-54 years, H.No. 19-30A, Behind SVS Temple, Pattikonda (P), Kurnool (Dt)

పై దావా నాడు Disputant కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 98,830/- అసలు మరియు ఖర్చులు వడ్డి రాబట్టుకొనుటకు గాను మీ పైన దాఖలు చేసిన Dispute 1 నుండి 4 opponents అయిన మీరు తేది : 22-9-2023 ఉదయం గం॥ 10:30ని ॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీరు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తెలుపుకొనగలరు లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి వుత్తర్వు మేరకు)
వాయిదా తేది : 22-09-2023

By Order of the Deputy Registrar of chits /Arbitrator at Kurnool.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT : KURNOOL.
Dispute No. ARC/KNL : 209/2022

Between :
M/s. Margadarsi Chit Fund (P) Ltd., Kurnool. ... Disputant
and
Gantapogulla Rameshwari & Others ..... Opponents

Notice to Opponents 1 to 5

1. Gantapogulla Rameshwari, W/o. G. Srinivasulu a/a-36 years, H.No. 6-1-55/1, Ambedkar Nagar, Gadwal (P) T.S.
2. Perusomula Parvathi, W/o. M. Subramanyam a/a-51 years, H.No. 76-97-39A, Chandra Sekhar Nagar, NDK Road, Kurnool.
3. Muchu Yesudas S/o. M. Jacob a/a-47 years Q.No. C-35, S.R.B.C. Colony, Nandyal (P) Dist.
4. Paruchuri Sreetharamanjaneyulu, S/o. P. Seshaiah, a/a-46 years, H.No. 87-1036-2-1, Ganesh Nagar, Near Ramachandra Mission, Kurnool.
5. Gantapogulla Srinivasulu, S/o.G. Narayana a/a-55 years, H.No.6-1-55/1-A, Ambedkar Nagar, Gadwal (P) T.S.

పై దావా నాడు Disputant కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 1,26,960/- అసలు మరియు ఖర్చులు వడ్డి రాబట్టుకొనుటకు గాను మీ పైన దాఖలు చేసిన Dispute 1 నుండి 5 opponents అయిన మీరు తేది : 22-9-2023 ఉదయం గం॥ 10:30ని ॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీరు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తెలుపుకొనగలరు లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయ డమైనది.

(కోర్టు వారి వుత్తర్వు మేరకు)
వాయిదా తేది : 22-09-2023

By Order of the Deputy Registrar of chits /Arbitrator at Kurnool.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) KURNOOL.
DISPUTE No.DRA/CFS/52/2023

Between:-
MAHODHARA CHIT FUNDS PVT LTD, Rep by its Foreman, G.Venkata Ramana. ... DISPUTENT
-Vs-
K.Nandini and Others ... OPPONENTS

NOTICE TO OPPONENTS 1 TO 3

1. K.Nandini W/o S.Venkateswarlu, Hindu, H.No.77-40-11/C5, Ayyappa Swamy Nagar, Near Sunkulamma Temple, Kurnool city.
2. Chand Basha S/o Shalimiah, Muslim, H.No.2-66,Singavarm village, Mahaboob Nagar, Telangana-509152.
3. Dudekula Hussain Bash S/o Dudekula Hussaini, Muslim, H.No.6-106, Ramalayam veedi,Yalluru,Kurnool City.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.1,15,750/- against you are hereby summoned /notice to appear in this Hon'ble Court of Deputy Registrar of Chits in person on the 22-09-2023 at O/o District Registrar, Registration & Stamps dept., Abbas Nagar, Kurnool at 11.00 A.M. to answer the aforesaid claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS KURNOOL

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) KURNOOL.
DISPUTE No.DRA/CFS/59/2023

Between:-
DEVANSHYA CHIT FUNDS PVT LTD, Rep by its Foreman, N.KrishnaMurthy, Adoni. ... DISPUTENT
-Vs-
B.SAHIDABEE and Others ... OPPONENTS

NOTICE TO OPPONENTS 1 TO 3

1. B.Sahidabee W/o Bade Saheb, Muslim, H.No.18/482, Court Road,Yemmiganur, Kurnool Dist.
2. Bakkar Mansoor S/o B.Bade Saheb, Head Master, Z.P.High School, Gonegandla (Vi & M), H.No.18/482-1, Court Road,Yemmiganur, Kurnool Dist.
3. M.Surendra Babu S/o M.Thippanna, Junior Assent, MPDO Office, Holagunda, Kurnool Dist.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.3,28,265/-against you are hereby summoned /notice to appear in this Hon'ble Court of Deputy Registrar of Chits in person on the 22-09-2023 at O/o District Registrar, Registration & Stamps dept., Abbas Nagar, Kurnool at 11.00 A.M. to answer the aforesaid claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS KURNOOL

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) KURNOOL.
DISPUTE No.DRA/CFS/60/2023

Between:-
DEVANSHYA CHIT FUNDS PVT LTD, Rep by its Foreman, N.KrishnaMurthy, Adoni. ... DISPUTENT
-Vs-
K.Sowjanya and Others ... OPPONENTS

NOTICE TO OPPONENTS 1 TO 3

1. K.Sowjanya W/o THimma Reddy, Hindu, H.No.1/2193,Weakars Colony, Yemmiganur, Kurnool Dist.
2. Bakkar Mansoor S/o B.Bade Saheb, Head Master, Z.P. High School, Gonegandla (Vi & M), H.No.18/482-1, Court Road,Yemmiganur, Kurnool Dist.
3. Mahammad Anwar Sadath S/o Md.Sharif, Record Asst. Govinda Reddy Complex, Kodumur, Kurnool Dist.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.47,702/- against you are hereby summoned /notice to appear in this Hon'ble Court of Deputy Registrar of Chits in person on the 22-09-2023 at O/o District Registrar, Registration & Stamps dept., Abbas Nagar, Kurnool at 11.00 A.M. to answer the aforesaid claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS KURNOOL

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) KURNOOL.
DISPUTE No.DRA/CFS/57/2023

Between:-
MAHODHARA CHIT FUNDS PVT LTD, Rep by its Foreman, G.Venkata Ramana. ... DISPUTENT
-Vs-
P. DADA SAHEB and Others ... OPPONENTS

NOTICE TO OPPONENTS 1 TO 6

1. P.Dada Saheb S/o P. Nabi Saheb, H.No.43/253-H,N.R.Peta,Road No.-10, Kurnool Dist. A.P.
2. P. Khaja banda S/o P.Nabi Saheb, H.No.40-434, Eswar Nagar, Near Children Park, Kurnool Dist. A.P.
3. P.Khaja Hussain S/o P.Nabi Saheb, LIG-22, Near National School, Kurnool Dist.A.P.
4. S. Rasul Bee W/o S. Magannad Rafi, H.No.96-3-35-172-10, Vijaya Lakshmi Nagar, Near Santosh Nagar, Kurnool City.
5. P. Rizwan Begam W/o P. Dada Saheb, H.No.43/253-H,N.R.Peta, Road No.-10, Kurnool Dist. A.P.
6. K.Siva Rani Reddy S/o J.Rami Reddy, H.No.1/400,Nakkavagula palle, Kothakota, Kurnool Dist. A.P.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.7,17,550/- against you are hereby summoned /notice to appear in this Hon'ble Court of Deputy Registrar of Chits in person on the 22-09-2023 at O/o District Registrar, Registration & Stamps dept., Abbas Nagar, Kurnool at 11.00 A.M. to answer the aforesaid claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS KURNOOL

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT : KURNOOL.
Dispute No. ARC/KNL : 215/2022

Between :
M/s. Margadarsi Chit Fund (P) Ltd., Kurnool. ... Disputant
and
Bukke Balaraju Naik & Others ..... Opponents

Notice to Opponents 1 to 6

1. B. Bala Raju Naik, S/o. B. Chinnaswamy Naik, a/a-51 years, C/C-19, C.Camp., Kurnool.
2. B. Raju Naik, S/o. B. Venkateswarlu Naik a/a-34 years, H.No.9-36, Andhra Backside, Near Sri Rama Theatre, Dhone (P) Kurnool Dist.
3. M. Govindaswamy Naik S/o. M. Ramadasu Naik, a/a-43 years H.No. 2-348, Ahobilam Thanda, Ahobilam (P) Kurnool Dist.
4. Ramavath Eswaramma Bai W/o. D.Bala Naik a/a-41, Joharapuram Road, Kurnool.
5. Bukke Jyothi Lakshmi W/o. B. Bala Raju Naik a/a-48 years, H.No. c/c-11, C,Camp, Kurnool.
6. Nasari Venkata Ramanaiah S/o. N. Venkateswarlu a/a-42 years, H.No. 2-32, Main Road, Near Govt Hospital, Ahobilam (P), Kurnool (Dt.)

పై దావా నాడు Disputant కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 2,85,810/- అసలు మరియు ఖర్చులు వడ్డి రాబట్టుకొనుటకు గాను మీ పైన దాఖలు చేసిన Dispute 1 నుండి 6 opponents అయిన మీరు తేది : 22-9-2023 ఉదయం గం॥ 10:30ని ॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీరు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తెలుపుకొనగలరు లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి వుత్తర్వు మేరకు)
వాయిదా తేది : 22-09-2023

By Order of the Deputy Registrar of chits /Arbitrator at Kurnool.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT : KURNOOL.
Dispute No. ARC/KNL : 214/2022

Between :
M/s. Margadarsi Chit Fund (P) Ltd., Kurnool. ... Disputant
and
Agasaladinne Sreenivasa & Others ..... Opponents

Notice to Opponents 1 to 5

1. Agasaladinne Sreenivasa, S/o. A. Krishnaiah Setty, a/a-53 years, H.No. 18-481-A, Matkarwadi Street, Adoni (P), Kurnool (Dt.)
2. Agasaladinne Manjunatha, S/o. A. Krishnaiah Setty, a/a-43 years, H.No. 11/9-10, Near Dinesh Function Hall, Bypass circle, Yemmiganur Road, Adoni (P), Kurnool (Dt)
3. Agasaladinne Raganna Setty S/o. A. Krishnaiah Setty a/a-50 years H.No. M.I.G.-162, A.P.H.B.Colony, Adoni (P), Kurnool (Dt)
4. Boggaarapu Rekha Rani, W/o. A. Manjunatha, a/a-37 years H.No. 11/9-10, Near Dinesh Function Hall, Bypass circle, Yemmiganur Road, Adoni (P), Kurnool (Dt)
5. Akshintala Tirumala Setty, S/o. A. Pompaiah Setty, a/a-50 years, H.No. 11-20, Flower Bazar, Adoni (P), Kurnool (Dt)

పై దావా నాడు Disputant కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 2,42,930/- అసలు మరియు ఖర్చులు వడ్డి రాబట్టుకొనుటకు గాను మీ పైన దాఖలు చేసిన Dispute 1 నుండి 5 opponents అయిన మీరు తేది : 22-9-2023 ఉదయం గం॥ 10:30ని ॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీరు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తెలుపుకొనగలరు లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి వుత్తర్వు మేరకు)
వాయిదా తేది : 22-09-2023

By Order of the Deputy Registrar of chits /Arbitrator at Kurnool.

పంట పొలాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రస్తుత పంటలకే నీరిచ్చే అవకాశం

- కొత్తగా వేసే పంటలకు అనుమానమే..
- వర్షాలు కురిస్తేనే పూర్తి స్థాయిలో...
- 14న జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం
- నీటి విడుదలపై స్పష్టత వచ్చే అవకాశం

శ్రీశైలం డ్యామ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకే నీళ్లు ఇస్తారా లేక ఇప్పుడు వేసుకోబోతున్న పంటలకు కూడా నీళ్లు ఇస్తారా అన్నది రెండు రోజుల్లో తేలనున్నది. ఈ నెల 14వ నీటి పారుదల సలహా మండలి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో సాగునీటి విడుదలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. జిల్లా వ్యాప్తంగా తెలుగు గంగ కింద 80 వేల ఎకరాలు, ఎస్ఆర్‌బిసి కింద 70 వేల ఎకరాలలో వివిధ రకాల పంటలు రైతులు సాగు చేశారు. ఈ పంటలకు ప్రస్తుతం ఉన్న నీటిని వారబందీ ప్రకారం ఇస్తేనే పంటలను కాపాడుకోగలమని అధికారులు అంటున్నారు. రెగ్యులర్ గా నీళ్లు ఇస్తే ప్రస్తుతం ప్రాజెక్ట్‌లలో ఉన్న నీరు సరిపోదని చెబుతున్నారు. ఆగస్ట్ 11 నాటికి శ్రీశైలంలో 123 టిఎంసిల నీరు ఉండగా ప్రస్తుతం ఖరీఫ్ సాగుకు నిరీచ్చేందుకు 45 టిఎంసిల నీటిని వాడుకున్నారు. దీంతో 85 టిఎంసిలకు నీటి నిల్వలు పడిపోయాయి. అయితే ఇటీవల కురిసిన వర్షంతో మళ్లీ శ్రీశైలం ప్రాజెక్ట్‌కు 7 టిఎంసిల నీరు వచ్చి చేరింది. దీంతో 92 టిఎంసిలకు పెరిగింది. ప్రస్తుతం వెలుగోడు రిజర్వాయర్‌లో 7.3 టిఎంసిల నీటి నిల్వ ఉండగా మరో.5 టిఎంసిలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే గోరుకల్లులో 8 టిఎంసిలు, అవుకు రిజర్వాయర్ 1 టిఎంసిల నీటి నిల్వలు ఉన్నాయి. ఎస్ఆర్‌బిసికి, వెలుగోడు నుండి తెలుగు గంగ కింద సాగు చేసుకున్న ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు నీరు ఇచ్చేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే తెలుగు గంగకు 1000 క్యూసెక్యుల నీటిని మంగళవారం విడుదల చేశారు. ప్రస్తుతం నీటి నిల్వలను బట్టి వార బందీ ప్రకారం అయితేనే ఉన్న పంటలకు నీరు సరిపోతుందని, అలా కాకుండా రెగ్యులర్‌గా వదిలితే కష్టమే అంటున్నారు అధికారులు. ఇదిలా ఉండగా కెసి ఆయకట్టు పరిస్థితి ప్రశ్నార్థకంగానే మిగలనుంది. సుంకేసుల బ్యారేజ్‌లో నీటి నిల్వలు లేకపోవడం వలన కెసి కింద వరి కంటే ఆరు తడి పంటలకు రైతాంగం మొగ్గు చూపడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుతం పోతిరెడ్డి పాడు నుండి మల్యాల ఎత్తిపోతల పథకంకు 1,688 క్యూసెక్యుల నీరు ఇన్ ఫ్లో ఉంది. ఆ నీటిని లిఫ్ట్ చేసి కెసికి వదలాలి. అయినా ఆ నీరు సరిపోయో పరిస్థితి లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కెసి కింద దాదాపు లక్ష ఎకరాలు పంటలు సాగు అయినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. ఏదేమైనా ఉన్న నీటి లభ్యతను బట్టి పంటలకు నీళ్లు ఇచ్చేందుకు అధికార యంత్రాంగం సిద్ధం అవుతుంది. వరుణుడు కరుణిస్తేనే పూర్తి స్థాయిలో రైతుల పంటలకు సాగు నీరు ఇవ్వగలమని, లేకుంటే భరోసా ఇవ్వలేమని అధికార యంత్రాంగం స్పష్టం చేస్తుంది. ఈ నెల 14న జరిగే నీటి పారుదల సలహా మండలి సమావేశంలో జిల్లా పాలన యంత్రాంగం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే..

కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేయాలి

- సమాచారం ఇవ్వకుండా పంటల తొలగింపు అన్యాయం : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

హైవే రోడ్డు పేరుతో రైతులకు సమాచారం ఇవ్వకుండా పంట పొలాలను తొలగిస్తున్న కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం నాయకులు పి ఫకీర్ సాహెబ్, టి.గోపాలకృష్ణ రైతులతో కలిసి నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు, దామగట్ల, బొల్లవరం గ్రామాల పరిధిలో హైవే రోడ్డు పేరుతో తొలగిస్తున్న మొక్కజొన్న పంటలను వారు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైవే రోడ్డు నిర్మాణం కోసం భూసేకరణ 2013 భూసేకరణ చట్ట ప్రకారం గ్రామంలో గ్రామ సభ జరిపి రైతుల ఆమోదం పొందిన తర్వాత మార్కెట్ రేట్ కన్నా నాలుగు అంతలు రైతులకు భూమి పరిహారం చెల్లించాలని, ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇంప్లిమెంట్ చేయాలని, చట్టంలో ఉండగా చట్టానికి విరుద్ధంగా రైతులకు సమాచారం ఇవ్వకుండా, కొంతమంది రైతులకు అర కొర నష్టపరిహారం రైతులకు తెలియకుండా వారి బ్యాంకుల్లో కొంత జమ చేశారని వారు తెలిపారు. కొంతమంది కౌలు రైతులు భూమి సాగు చేస్తున్నారని వారు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం అధికారులు వెంటనే రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతులకు న్యాయం చేసిన తర్వాత మాత్రమే హైవే రోడ్డు పనులు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. లేనియెడల రైతులకు అండగా సిపిఎం నిలబడు తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ కొట్టురు దాంగట్ల గ్రామానికి చెందిన రైతులు బషీర్ మియా, వెంకటేశ్వర్లు సయ్యద్ బాషా, వహీ దుల్లా బేగ్, షాకీర్, నిసారమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసు నిందితులు అరెస్టు : ఎస్‌పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పెద్దకొట్టాల గ్రామానికి చెందిన సిందే నర్సోజీ హత్య కేసులో 7 మంది నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితులను మీడియా ముందు హాజరు పరిచి ఎస్‌పి వివరాలను వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 4న పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన సిందే నర్సోజీని అదే గ్రామం ఊరిబయట ఇటుకల బట్టీల వద్ద తన భార్య సిందే జయశ్రీతో అక్రమ సంబంధం పెట్టుకున్న కుమారి రవీంద్ర, అతని స్నేహితులు కలిసి తలపై నరికి చంపారని మృతుడి తల్లి సిందే రామ్ బాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా అతని భార్యనే హత్య చేయించినట్లు తేలిందన్నారు. నిందితులు కుమారి.రవీంద్ర, గుండపోగుల రాజేశ్ ఏ బొంగు, కాలె వెంకట రమణ, నక్క చిన్న నరసింహుడు ఏ బుజ్జి గాడు, నల్లబోతుల వెంకటేశ్వేర్లు, జజ్జం నాగేంద్ర సింధే జయశ్రీలను చాబోలు రోడ్డులో గల న్యూ వెంకటేశ్వర సీడ్స్ ఎదురుగా గల పాత ఇటుకల బట్టి రేకుల షెడ్ల వద్ద అరెస్టు చేశారన్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరచిన తాలూకా పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో ఏఎస్పీ జీ.వెంకట రాముడు, డీఎస్పీ మహేశ్వర్ రెడ్డి, తాలూకా సీఐ ఎం.దస్తగిరి బాబు, ఎస్ఐలు నాగరాజు, రామ మోహన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెల చివరి వరకు 30 యాక్టు అమలులో : మాజీ సిఎం చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో జిల్లాలో ఈ నెల చివరి వరకు 30 యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో 30 యాక్ట్ ఎన్ని రోజులు అమలులో ఉండబోతుందని అడిగిన ప్రశ్నకు ఎస్‌పి సమాధానమిచ్చారు. అనుమతి లేకుండా ర్యాలీలు, నిరసనలు చేపట్టరాదని చెప్పారు. ఏదైనా కార్యక్రమం చేయాలంటే పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. 30 యాక్ట్ ఉన్న నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బంద్ సందర్భంగా 40 మందిపై కేసులు నమోదు చేశామని, 390 మందిని అరెస్టులు చేసినట్లు తెలిపారు.

పుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చర్యలు : నంద్యాల పట్టణంలో పుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్‌పి హెచ్చరించారు. ఇప్పటికే పెట్టుకున్న షాపులను ఖాళీ చేయించామని తెలిపారు. అయినప్పటికీ మళ్లీ ఆక్రమించుకున్నారని పుట్ పాత్‌లపై పాదచారులు తిరగడానికి వీలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపాలిటీ, పోలీసులు కలిసి పుట్ పాత్‌లు ఆక్రమించుకున్న వారికీ ఫొటోలు తీసి నోటీసులు ఇస్తామన్నారు. రెండు, మూడు రోజులు సమయం ఇచ్చి తొలగిస్తామన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి

రాజకీయ లబ్ధి కోసమే యుసిసి ప్రతిపాదన

- సదస్సులో ఎమ్మెల్సీ పిడిఎఫ్ ఫ్లోడ్ లీడర్ కెఎస్ లక్ష్మణ్ రావు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

యుసిసి ఇప్పటికిప్పుడే సాధ్యం కాదని 21వ లా కమిషన్ చెప్పిందని, కేవలం రాబోయో ఎన్నికల్లో లబ్ది పొందాలనే ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చిందని పిడిఎఫ్ ఫ్లోడ్ లీడర్ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణ్‌రావు అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ కాలేజీలోని వివేకానంద ఆడిటోరియంలో 'మణిపూర్ హింసకాండ-ఉమ్మడి పౌర స్మృతి' అంశంపై విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జెవివి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగరాజు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. కెఎస్.లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ మణిపూర్ హింసాకాండలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దోషిగా మిగిలిపోయిందన్నారు. మెయితీలకి, కుకీలకు మధ్య సమస్య పరిష్కరించడానికి కేంద్రం అఖిల పక్ష సమావేశం వేయకుండా ఘర్షణ పెరిగేలా ప్రభుత్వం ప్రయత్నించిందని విమర్శించారు. ఆ ఘర్షణ ద్వారా బిజెపి ప్రభుత్వం లబ్ది పొందడానికి ప్రయత్నించిందన్నారు. దానివల్ల దాదాపు 300 మంది కుకీలు చనిపోయారన్నారు. వేల మంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఏర్పాటు చేయాలని, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. యుసిసిపై చర్చ లేకుండా అమలు చేయవద్దని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. సిఎఎ, యుసిసి వంటివి తెర పైకి తెచ్చి ప్రజల మధ్య అనైఖ్యత సృష్టిస్తున్నారని విమర్శించారు. బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారన్నారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, మనకు ఇచ్చిన హక్కులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణ్ రావు

అనంతరం విజ్ఞాన కేంద్రానికి నంది విజ్ఞాన కేంద్రంగా నామకరణం చేశారు. పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు రామరాజు, భగత్ సింగ్ గ్రంథాలయం చైర్మన్, ప్రముఖ న్యాయవాది బి.శంకరయ్య, సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ న్యాయవాది శ్రీనివాసులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, ప్రసాద్, నాయకులు గోపాల్, జెవివి నాయకులు గురుస్వామి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలో ఈ నెల 22వ తేదీ శుక్రవారం సామూహిక గణేష్ విగ్రహ నిమజ్జన మహోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ పోలీస్ యంత్రాంగాన్ని, సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డితో కలిసి సంబంధిత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో మొదటి కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 22న స్థానిక చిన్నచెరువు కట్ట వద్ద వినాయక ఘాట్‌లో గణేష్ నిమజ్జనానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు కోరిన మేరకు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో దాదాపు 320 విగ్రహాలు నిమజ్జనం కానున్నట్లు కమిటీ సభ్యులు సూచిస్తున్నారని, ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రధానంగా గణేష్ విగ్రహాలు ప్రయాణించే రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ తీగల సర్దుబాటు, రోడ్లకు ప్యాచ్ వర్క్‌లు పూర్తి చేయాలన్నారు. భారీ గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్లను ఏర్పాటు చేయాలని ఉప రవాణాశాఖ అధికారులకు సూచించారు. చిన్న చెరువు, కుందూ నది సమీపంలో పుట్టీలతో పాటు అవసరమైన స్విమ్మర్లను, లైఫ్ జాకెట్, రోప్స్ తదితర మెటీరియల్‌తో సిద్ధంగా ఉండాలని అగ్నిమాపక, మత్స్యశాఖ అధికారులకు తెలిపారు. గాంధీ చౌక్, చిన్న చెరువు సమీపంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్వోను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ రూట్ మ్యాప్ ప్రకారం గణేష్ విగ్రహాల ఊరేగింపుకు పకడ్బందీ ప్రణాళికతో పాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పోలీస్ యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, గణేష్ మహోత్సవ కేంద్ర సమితి కమిటీ అధ్యక్షులు గంగిశెట్టి విజయకుమార్, రామకృష్ణ విద్యా సంస్థల అధినేత జి. రామకృష్ణారెడ్డి, కార్యాధ్యక్షులు వైద్యం నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి నెరవాటి అమర్నాథ్, సివి చలం బాబు, నిమ్మకాయల సుధాకర్, కోశాధికారులు ధమాం శంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డబ్ల్యుఎస్ ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

పని చేతకాకపోతే వెళ్లిపోండి..

- అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

ప్రజాశక్తి - అవుకు : అవుకు మండల అధికారుల పని తీరు బాగాలేదని, ఇక్కడ పని చేయడం చేతకాకపోతే వేరే ప్రాంతాలకు వెళ్లిపోవచ్చని బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అంకితభావంతో పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. మంగళవారం అవుకు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, ఎంపీపీ చల్ల రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యుఎస్, వ్యవసాయ, వెలుగు, ఉపాధి హామీ, మరికొన్ని శాఖల అధికారుల తీరు అధ్వానంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. మంచినీటిని అందించే పైపులైన్లను కొందరు చెన్నంపల్లె గ్రామంలో పొలాలకు వాడుకుంటుంటే ఏం చేస్తున్నారని ఆ శాఖ అధికారిపై మండిపడ్డారు. చాలా మంది రైతులు, ప్రజలు తనకు ఫోన్ చేసి పథకాలు అందడం లేదని వాపోతున్నారని తెలిపారు. ఇకపై అధికారులు తీరు మార్చుకొని ప్రజలకు సహకరించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అవుకు రిజర్వాయర్ వద్ద పైప్ లైన్ లీక్ అవుతుంటే ఎస్ఆర్బిసి అధికారులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో అంగన్వాడీ భవనాల నిర్మాణాలకు సంబంధించి ఇంతవరకు ప్రతిపాదనలు కూడా తయారు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, బనగానపల్లె నియోజకవర్గంలో నిధులు విడుదలై అంగన్వాడీ భవనాల నిర్మాణాలు చురుకుగా జరుగుతున్నాయని, ఇక్కడ మాత్రం ఏమాత్రం పని చేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. మండ లంలో ఏదైనా సమస్య ఉంటే ఎంపీపీ దృష్టికి, లేదా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బసాపురం తలారి మృతి

ప్రజాశక్తి - మహానంది : మండలంలోని బసాపురం గ్రామానికి చెందిన తలారి శవ్వాజి చిన్న ఓబులేసు(62) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. మహానంది తహశీల్దార్ జనార్ధన్ శెట్టి మంగళవారం గ్రామానికి చేరుకుని తలారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. అంత్యక్రియల నిమిత్తం రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ సురేంద్రనాథ్ రెడ్డి, కార్యాలయ సూపరిండెంట్ రామకృష్ణ, ఆయా గ్రామాల వీఆర్వోలు, సిబ్బంది ఉన్నారు.

ప్రజా చైతన్య దీపిక హనుమంతు

- సంస్మరణ సభలో పలువురు వక్తలు

ప్రజాశక్తి - ఆత్మకూరు

ప్రజాశక్తి దినపత్రిక ఆత్మకూరు డివిజన్ ఇన్చార్జిగా హనుమంతు ప్రజలను చైతన్యపరిచే కర దీపికగా పని చేశారని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో సీనియర్ జర్నలిస్టు ఆర్ఎస్ఆర్ గోపాల్ అధ్యక్షతన హనుమంతు సంస్మరణ సభ ఆత్మకూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా హనుమంతు చిత్రపటానికి ఎంపీడీవో మోహన్ కుమార్, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, పర్యావరణ ప్రేమికుడు సుబ్బయ్య చారి, కొత్త రామాపురం రామచంద్రుడు, ప్రజా సంఘాల నాయకులు, పాత్రికేయులు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు డాల్ వెంకటేశ్వర్లు, సీనియర్ గాయకులు కేజే చంద్రశేఖర్, శేషు, మాబాషలు హనుమంతుపై రాసిన గేయాలను ఆలపించారు. అనంతరం జరిగిన సభలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాజశేఖర్, వై నాగేంద్రుడు, వైసిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ మీర్, ప్రముఖ కవి గుంపుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ విజయ్ చౌదరిలు మాట్లాడారు. హనుమంతు పాములపాడు మండలం లింగాల గ్రామ ఉపసర్పంచుగా, బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి క్రీడాకారుడిగా, ప్రజాశక్తి ఆత్మకూరు డివిజన్ ఇన్చార్జిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. సామాజిక స్పృహతో ఈ ప్రాంత సమస్యలపై, పార్టీ ఉద్యమాలపై, ఎత్తిపోతల పథకాలపై వార్తలు రాశారని కొనియాడారు. హనుమంతు విలేకరిగా గానే కాకుండా వివిధ రాజకీయ నాయకులతో ఉన్న సంబంధాలతో పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఆయన మరణం తీరని లోటన్నారు. సంస్మరణ సభ ముగింపు సందర్భంగా పాత్రికేయులు కృష్ణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, కొత్తపల్లె, పాములపాడు, వెలుగోడు, మండలాల పాత్రికేయులు పీటరు చంద్ర, భాస్కర్, కాజా, శ్రీను, శివ గౌడు, శ్యాం, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యుగంధర్ రెడ్డి, సీఐటీయు నాయకులు రణధీర్, రామ్ నాయక్, ఏ సురేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, నరసింహ నాయక్, ఎన్ స్వాములు, వెంకటేశ్వర్లు, సుధాకర్, ఎస్ ఎఫ్ ఐ సంఘం నాయకులు దినేష్, వివిధ ప్రజా సంఘాలు రాజకీయ నాయకులు పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హనుమంతు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పిస్తున్న అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, పాత్రికేయులు

సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్

వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరంలోని పడమటి వీధికి చెందిన వెంకటలక్ష్మి (32) భర్త, అత్త, మరిది వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై శరత్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మహాదేవపురం గ్రామానికి చెందిన వెంకటలక్ష్మిని రుద్రవరంకి చెందిన సుబ్బారాయుడు 14 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక అబ్బాయి ఇద్దరు అమ్మాయిలు సంతానం.

గత కొన్ని రోజుల నుంచి భర్త సుబ్బరాయుడు, అత్త వెంకటలక్ష్మి, మరది నాగేంద్రలు ఆమెను అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేయడంతో తాళలేక పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మెప్మా ఆధ్వర్యంలో ఆహా క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మంగళవారం మెప్మా అధర్వంలో ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్‌ను తహశీసిల్దార్ హరినాథ రావు, మునిసిపల్ కమిషనర్ రమేష్ బాబులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం పొదుపు సంఘాల ద్వారా స్థిరమైన జీవనోపాధిని ప్రోత్సహించడంలో భాగంగా వైఎస్సార్ ఆసరా, వైస్సార్ సున్నా వడ్డీ, వైస్సార్ చేయూత పథకాలు అందజేస్తుందన్నారు. ప్రభుత్వం పట్టణ మహిళల జీవనోపాధి అభివృద్ధికి మెప్మా ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ మెప్మా స్వయం సహాయక సంఘ సభ్యులు ఆహార ఉత్పత్తుల రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా ఆహార ఉత్పత్తులు తయారు చేసే సంఘ సభ్యుల ద్వారా ఆసుపత్రులలో రోగుల సహాయకులకు పరిశుభ్రమైన నాణ్యమైన పౌష్టికాహారాన్ని అతి తక్కువ ధరకు అందిస్తామన్నారు. స్థానిక పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో ఆసుపత్రులు, బస్టాండ్, ఇతర ముఖ్య ప్రదేశాలలో ప్రదేశాలలో క్యాంటీన్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన ఆహార ప్యాకెట్లను సరఫరా చేస్తారన్నారు. కార్యక్రమంలో రుద్రవరం తహశీల్దార్ రవీంద్ర ప్రసాద్, వైసిపి పట్టణ కన్వీనర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మెప్మా అధికారి సుబ్బయ్య, సిఒలు, పట్టణ సమాఖ్య అధ్యక్షులు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న కమిషనర్, తహశీల్దార్

వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరి : ఎస్ఐ



మాట్లాడుతున్న ఎస్ఐ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు అన్ని పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎస్సై సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఉయ్యాలవాడ పోలీస్ స్టేషన్లో ఎస్సై మాట్లాడుతూ చాలామంది వాహనదారులు వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్నారని, పత్రాలు కూడా ఉండడం లేదన్నారు. అలాంటి వాహనాలను సీజ్ చేయడమే కాకుండా వారిపైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వారు తెలిపారు.

హౌసింగ్ ఇన్‌ఛార్జి పీడీగా వెంకటసుబ్బయ్య

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : హౌసింగ్ ఇన్చార్జి పిడిగా ఎం.వెంకటసుబ్బయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఉన్న పీడీ భాస్కర్ నాయుడు ఆరోగ్యం బాగాలేకపోవడంతో సెలవుల్లో వెళ్లారు. ఆయన స్థానంలో కర్నూలు జిల్లా కో-ఆపరేటివ్ కార్యాలయంలో డిసిఒగా విధులు నిర్వహిస్తున్న ఎం.వెంకట సుబ్బయ్యను నంద్యాల జిల్లా ఇన్చార్జి హౌసింగ్ పీడీగా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

సిఎం సహాయ నిధి వరం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె : పేదలకు ఆరోగ్య శ్రీ పరిధిలోని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో 19వ విడత ముఖ్యమంత్రి సహాయక ద్వారా 16 మంది లబ్ది దారులకు మంజూరయిన రూ. 16 లక్షల 35 వేలు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 19 విడతల్లో ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 883 లబ్ధిదారులకు 5 కోట్ల 24 లక్షల 99 వేల 500 వందల రూపాయల చెక్కులను పేదలకు ఆరోగ్య చికిత్స కొరకు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి రైతు విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు మంగవరపు శివ రామిరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలి

అంగన్వాడీలో మాట్లాడుతున్న దృశ్యం

పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డల ఆరోగ్యం

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ సెంట ర్లలో లభించే పౌష్టికాహారం తోనే తల్లి బిడ్డల ఆరోగ్యమని వైద్యాధికారి విజయేంద్ర వర్మ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ తెలిపారు. మంగళవారం మండలంలోని శివపురం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మహా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామా ల్లో ఉన్న అంగన్వాడి సెంటర్లకు వస్తున్న పౌష్టికా హారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే పలు ఆరోగ్య జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుంకమ్మ, పంచాయతీ కార్యదర్శి అజ్మతునిస, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం : ఎంపిడిఒ

సమావేశంలో మాట్లాడుతున్న వైద్య అధికారి, ఎంపీడీవో

ప్రజాశక్తి - పగిడ్యాల

సీజన్ వ్యాధులు అంటూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో వెంకటరమణ, వైద్యాధికారి డాక్టర్ మోహన్ పంచాయతీ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యద ర్శులు అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీజన్ వ్యాధుల గురించి, అంటు వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నీటిని పరిశుభ్రంగా ఉంచినప్పుడే కొన్ని రోగాలను నివారించవచ్చు అన్నారు. గ్రామంలోని అపరిశుభ్రంగా ఉన్న చోట తక్షణమే పరిశుభ్రం చేయాలని నిన్న ట్యాంకుల వద్ద శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లిం చాలని వారు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఈఓఆర్ డి నాగేంద్రయ్య, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ శివకుమార్ పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కొత్త ఫించన్లు పంపిణీ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

కొత్తపింఛన్లను పంపిణీ చేస్తున్న చైర్మన్

నందికొట్కూరు మున్సిపాలిటీ సాయిబాబ పేట 8వ సచివాలయం పరిధిలోని 16, 17వ వార్డు నందు మంగళవారం నాడు కొత్త పింఛన్లను లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు షేక్ అబ్దుల్ రవూఫ్, కాటెపోగు చిన్నరాజు, లాలు ప్రసాద్ వైసిపి నాయ కులు డి.రమేష్ వాలంటీర్ సురేష్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

క్రీడ పోటీలను ప్రారంభిస్తున్న జడ్పిటిసి దివ్య, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రమాదేవి

ప్రజాశక్తి - పగిడ్యాల

క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని జెడ్పిటిసి పుల్యాల దివ్య, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి గారి రమాదేవి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న అన్నారు. మంగళవారం పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పిటిసి పుల్యాల దివ్య, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి గారి రమాదేవి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న ముఖ్య అతిథులుగా హాజరై అండర్14 క్రీడలను ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో క్రీడలు ఆడాలని వారు క్రీడాకారులకు సూచించారు. ప్రతిభను కనపరిచి పాఠశాలకు గ్రా మానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుభాన్, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మధుసూదన్ రావు, ఉపాధ్యాయులు రషీద్ మియ్య, టి కష్ణ, శ్రీనాథ్ కుమార్, చందు, వెంకటేశ్వర్లు, రాగన్న, క్రీడా శ్రీ తోకల పితాంబ రెడ్డి ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎస్జిఎఫ్ క్రీడాకారుల ఎంపిక

ఆత్మకూర్ : మండల స్థాయి ఎస్జిఎఫ్ క్రీడా పోటీలు ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 500 మందికిపైన క్రీడాకారులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారు కే నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎంఇఒలు జానకి రామ్, సురేష్లు పాల్గొని రిబ్బన్లు కట్ చేసి వివిధ క్రీడలను ప్రారంభించారు. బుధవారం కూడా కొనసాగునున్న ఈ పోటీల్లో విద్యార్థులకు భోజన, మంచినీటి వసతులను ఏర్పాటు చేసిన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండలస్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ వీరభద్రుడు, వైస్ ఎంపీపీ ముల్లా.రఫీ, ఉపసర్పంచ్ మహమ్మద్ సోహెల్లు ప్రారంభించారు. 9 క్రీడాంశా లలో పోటీలు నిర్వహిస్తున్నట్లు వ్యాయమ ఉపాధ్యా యుడు ములా.దాదాపీర్ తెలిపారు. వైఎస్సార్సిపి నాయకులు వార్డు మేంబర్లు బురాందీన్, షేక్షావలి, విద్యాకమిటి చైర్మన్ కె. అబ్దుల్లా, సిద్దిఖ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎంఎవి సుమన్, కె. శ్రీనాథ్ రెడ్డి, జి.ఆశాజ్యోతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

మహానంది: క్రీడలను ప్రారంభిస్తున్న జడ్పిటిసి

క్రీడలతో మానసికోల్లాసం : జడ్పిటిసి

మహానంది: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని జెడ్పిటిసి కెసిఆర్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ రామసుబ్బయ్య, హెచ్ఎం నారాయణ, ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి కెసిఆర్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శివ నాగజ్యోతి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శవ్వా శరభారెడ్డి, సర్పంచ్ శవ్వా శ్రీలక్ష్మి, ఎంపిటిసి పిట్టల సునీత, ఎంపీడీవో శివ నాగజ్యోతిలు హాజరై ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, తదితర పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 లింగన్న, పిఈటిలు కృష్ణయ్య, మాభాష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. పాఠశాల హెచ్ఎం జేవి సుబ్బారాయుడు మాట్లా డుతూ ఈ పోటీలు అండర్-14, 17 విభాగంలో బాలబాలికలకు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ పోటీలను మండల ఎంపీపీ బాలస్వామి, ఎంఈఓ లక్ష్మి, ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, పాఠశాలకమిటీ చైర్మన్ బ్రహ్మయ్య, వైసిపి నాయకుడు బైరి బ్రహ్మం ప్రారంభించారన్నారు.

ఆత్మకూరులో ఆటలు ఆడుతున్న క్రీడకారులు

తెలుగుదేశం పార్టీ కార్యకర్త మృతదేహాన్ని కి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

మనస్థాపంతో టిడిపి కార్యకర్త మృతి

- నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

మండల పరిధిలోని నారాయణపురం గ్రామా నికి చెందిన టీడీపీ కార్యకర్త కందుకూరి నరసింహాచారి (32) చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టుతో మనస్థాపనికి గురై గుండె పోటుతో మృతి చెందిన్నట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. చంద్రబాబును పోలీసులు అరెస్ట్ చేసినప్పటి నుంచి ఆయన టీవీల్లో అదే వార్తలను చుస్తుండేవాడని, ఈ క్రమంలో సోమ వారం రాత్రి ఒక్కసారిగా కుప్పకూలడని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఆయనను హుటాహుటిన ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందాడని చెప్పారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మంగళవారం ఉదయం భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.కుటుంబ సభ్యుల ను పరామర్శించి కార్యకర్త మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుని వివరాలు అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లి పార్టీ తరుపున బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతునికి భార్య లక్ష్మి, కొడుకు, కూతురు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట కంచర్ల సురేష్ రెడ్డి, కొరకంచి శంఖర్, కొరకంచి లింగా రెడ్డి, తాటికొండ బుగ్గ రాముడు, ముమ్మడి క్రిష్ణరెడ్డి,మహేష్ రెడ్డి,జాకీర్ ఖాన్, అమోస్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

పోషకాహారాన్ని తీసుకోవాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

గర్భిణులు, బాలింతలు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ చిట్టెమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చెర్లో కొత్తూరు అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోషక ఆహారాలను ప్రదర్శించారు. అంగన్వాడీ వర్కర్ రోజా రమణి, సుమలత, లక్ష్మీనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** అంగనవాడీ కేంద్రాలలో ఇచ్చే వైఎస్ఆర్ పోషణ కిట్లను గర్భిణలు, బాలింతలు తప్పకుండా తీసుకోవాలని రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావణి తెలిపారు. మండలంలోని చిన్న కంబలూరు అంగనవాడీ సెంటర్లో పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళావతి, ఎమ్మెల్హెచ్పి సువర్ణ, ఎంపీహెచ్ఎస్, ఝాన్సీ రాణి, హెల్త్ అసిస్టెంట్ చంద్రకుమారి, అంగనవాడీ టీచర్లు పద్మావతి, షాహినూర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సూపర్వైజర్ చిట్టెమ్మ

హామీలన్నీ నెరవేర్చిన సిఎం జగన్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాగలమర్రి

ఎన్నికలప్రచారాలలో,మ్యానిపెస్టలో ప్రకటించిన హామీలన్ని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేనని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని ముత్యాలపాడు గ్రామంలో ఒకటవ సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కు విచ్చేసిన ఎమ్మెల్యే నాని కి గ్రామ సర్పంచ్ శంకరమ్మ, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఎంపిపి వీరభద్రుడు,సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్,వైసిపి నాయకులు,కార్యకర్తలు గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త పింఛన్లు పంపిణీ చేసి, ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ,వైస్ ఎంపిపి రఫి,ఎంపిటీసిలు పత్తి నారాయణ,లక్ష్మిరెడ్డి,తబ్బిబ్బు బాబు,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

అన్నీ సమస్యలు పరిష్కరిస్తాం : ఎంపిపి

బేతంచెర్ల : మండలంలోని అన్ని గ్రామాలలోని సమ స్యలను దశలవారీగా పరిష్కరించడం జరుగుతుం దని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రుద్రవరం మండ్ల వానిపల్లి గ్రామాలలో గ్రామ సర్పంచ్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, వర్గ బేధం లేకుండా ప్రభుత్వం పథకాలను అందిస్తోందన్నారు. మంత్రి బుగ్గన చొరవతో మండలంలోని ప్రతి గ్రామానికి లింకు రోడ్లు, రైతు లు తమ పొలాలకు వెళ్లే మార్గములకు రోడ్డు సౌక ర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నా రు. ఈ కార్యక్రమంలో గూని నాగరాజు, సచివాల యాల మండల కన్వీనర్ కుంచే తిరుమలేశ్వర్ రెడ్డి, గోరుమాన్ కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, రామానాయుడు, చంద్రశేఖరయ్య గాజుల నాగేషు ఉపసర్పంచ్ గాజుల శీను, జనార్దన్, చిన్న స్వామి రెడ్డి, బాలుడు, రుద్రవరం ఎల్లయ్య, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

ప్రభుత్వ నిబంధనలను పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయ కులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు ఎస్ఎఫ్ఐ శ్రీశైలం మండల అధ్యక్షుడు షేక్ వలి మండల విద్యాశాఖ అధికారి డిఎస్ నాయక్కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం మండలం పరిధిలో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు పూర్తి వ్యతిరేకంగా నిర్వహిస్తున్నారన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, అధిక ఫీజుల వసూలు, పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు అమ్మకం లాంటివి నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా విద్యాసంస్థల యాజమాన్యలు పాఠశాలలను నడుపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ సాయి పాల్గొన్నారు.

వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

'చిమ్మనూరు' గోల్డ్లోన్ నూతన బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని వాసవి హాస్పిటల్ పక్కన చెమ్మనూరు క్రెడిట్స్ అండ్ ఇన్వెస్ట్మెంట్ లిమిటెడ్ (గోల్డ్ లోన్) నూతన బ్రాంచ్ను మేనేజర్ మధు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ రిబ్బన్ కట్ చేసి మంగళవారం నాడు ప్రారంభించారు. అనంతరం బ్రాంచ్ ఆవరణంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చిమ్మనూరు క్రెడిట్ అండ్ ఇన్వెస్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రైతులకు, మహిళలకు, ప్రజలకు అతి తక్కువ వడ్డీలకు రుణాలు కల్పించాలని కోరారు. ఏరియా మేనేజర్ బాలాజీ సింగ్, ప్రాడక్టు హెడ్ సుభి, జోనల్ హెడ్ బాలాజీ సింగ్, ఏరియా హెడ్ వేణుగోపాల్లు మాట్లాడు తూ చెమ్మనూరు క్రెడిట్ అండ్ ఇన్వెస్మెంట్ గోల్డ్ లోన్లో అతి తక్కువ వడ్డీరేట్లకే రుణాలను అందిస్తా మని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ లని, కౌన్సిలర్ లు లాలు మోహన్ రవిశంకర్ వరప్ర సాద్, అబ్దుల్ రవూఫ్లను శాలువాలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు బ్రాంచ్ మేనేజర్ మధు, సిబ్బంది ఫరూక్ బాషా, మసుం మియ్య, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన బ్రాంచిని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

గంగమ్మ ఆలయంలో ఎమ్మెల్యే సతీమణి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని తెలుగుపేటలోని గంగమ్మ దేవస్థానంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి జయమ్మ శ్రావణమాసం సందర్భంగా మంగళవారం బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని జయమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా పడాలని, రైతులు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించినట్లు తెలిపారు.

దర్గా స్థలం ఆక్రమణను అడ్డుకోండి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

గ్రామంలో దర్గా స్థలం ఆక్రమణపై అధికారులు చర్యలు తీసుకోవాలని చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన గ్రామస్తులు మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోకరమైన దర్గా అన్యాక్రాంతానికి గురై దర్గా చుట్టు జండా కర్రలు తీసుకొని తిరిగేందుకు స్థలం లేకుండా పోయిందని అన్నారు. దర్గా స్థలాన్ని ఆక్రమణకు గురి గురికాకుండా రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

15 లోగా పంట నమోదు చేసుకోండి

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఈనెల 15వ తేదీలోగా ఈ ఖరీఫ్లో సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవాలని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ తెలిపా రు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల ంలోని గ్రామాల రైతులు అందరూ ఈ ఖరీఫ్యాజన్లో వేసుకున్న పంటలను సంబంధిత రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

ప్రజల కోసమే వాటర్ ప్లాంట్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అవుకు

మండల కేంద్రంలోని మండల పరిషత్, ఎమ్మార్వో, వెలుగు, విద్య, ఉపాధి తదితర కార్యాలయాలకు ఎంతోమంది ప్రజల తమ అవసరాల నిమిత్తం వస్తుంటారని, వారి కోసమే మినరల్ వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేసినట్లు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నూతనంగా రూ. 13 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, మండల అధ్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డిలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో చల్లా కుటుంబంతో కలిసి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ పజలకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకే జిల్లా పరిషత్ నిధులతో ఇక్కడ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుమలరెడ్డి, కర్నూలు ఉమ్మడి జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్ రెడ్డి, యువ నాయకులు చల్లవిక్రాంతరెడ్డి, సర్పంచులు రామవరం మనోహర్, చిన్న కంబగిరి స్వామి, అవుకు బలిజ సంఘం అధ్యక్షుడు రమణ, కాంట్రాక్టర్లు మద్దయ్య, వంకదారి సతీష్, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి

పేర్ల సవరణ ప్రక్రియను వేగవంతం చేయండి

- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్కుమార్ మీనా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఓటర్ల జాబితాలో పేర్ల ఔసవరణ ప్రక్రియను వేగవంతం చేసి ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. మంగళవారం ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి ఆయన 'ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024'కు సంబంధించి ఓటర్ల జాబితా పునః పరిశీలన, 6,7,8 ఫామ్ ల స్వీకరణ, ఇంటింటి సర్వే, డూప్లికేట్, షిఫ్టెడ్, డెత్ ఎలెక్టోరల్స్, జంక్ క్యారెక్టర్, 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న హౌసెస్, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్, మొదటి, రెండవ, మూడవ దశ లో ఎపిక్ కార్డ్స్ జనరేషన్, ప్రిటింగ్, పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్, జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

పజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

బాల్య వివాహ నిరోధక చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేసి బాల్య వివాహాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ కమిటీ సభ్యులను, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ బాల్య వివాహాల నిరోధక చట్టంపై వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం బాల్య వివాహాల నిషేధ చట్టం వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జుబేదా బేగం, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ నిర్మల, బాలల సంరక్షణాధికారి శారద, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పశు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ జెవి.రమణ

ప్రజాశక్తి - రుద్రవరం

పశువులకు వచ్చే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డైరెక్టర్ జే.వి.రమణ తెలిపారు. మంగళవారం ఆలమూరు పశు వైద్యశాల పరిధిలో చేపట్టిన పశువులకు వచ్చే పారుడు వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పశు వైద్యశాలలో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్యశాల పరిధిలో 40 వేల పశువులు, మేకలు, గొర్రెలు ఉన్నాయని, వీటికి ప్రస్తుత సీజన్లో పారుడు వ్యాధి నివారణకు టీకాలు ఇస్తున్నట్లు తెలిపారు. రైతులకు టిఎంఆర్, దాణ విత్తనాలు, గడ్డి కత్తిరించే యంత్రాలు సబ్సిడీకి అందుబాటులో ఉన్నాయన్నారు. కావలసిన రైతులు 50 శాతం సబ్సిడీతో వాటిని కొనుగోలు చేయవచ్చన్నారు. ఆయన వెంట రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ గిడ్డయ్య, ఆలమూరు పశువైద్యాధికారి డాక్టర్ నాగ ప్రసన్న పశువైద్య సిబ్బంది ఉన్నారు. **మహానంది :** మండలంలోని పశు పోషకులు, రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని వెటర్నరీ లైవ్స్టాక్ ఆఫీసర్ సులోచన తెలిపారు. మహానంది మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని జెడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, పశువైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ద్వారా పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నట్లు ఆమె తెలిపారు.

రికార్డు లను పరిశీలిస్తున్న పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్

14న క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలను ఈనెల 14న నిర్వహి స్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బా రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు మురళి నాయక్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అండర్ 14 అండర్ 17 విభాగాలకు చెందిన బాల బాలిక లకు ఈ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, అట్లాటిక్స్, బాల్ బ్యాట్మెంటన్, యోగ, బ్యాట్మెంటన్ 9 క్రీడాంశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సుంకన్న నాయక్, స్వప్న, రినా బేగం పాల్గొన్నారు.

24న ప్రవక్త జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - బనగానపల్లె

ఈ ఈనెల 24న మిలాదున్నబి సందర్భంగా జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ప్రవక్త జీవిత చరిత్రపై ఖాన్ రైస్ మిల్ సమీపంలోని మస్జిద్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు జమాఅతె ఇస్లామి హింద్ అధ్యక్షులు అలీ బేగ్ మంగళవారం తెలిపారు. పోటీలు తెలుగులో ఉంటాయని, పాల్గొనే వారు ఈనెల 17 తేదీ లోపల రూ.150/-ఎంట్రీ ఫీజ్ కట్టి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ 5 వేలు, రెండవ బహుమతి రూ.3 వేలు, మూడవ బహుమతి రూ. 2 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పేర్ల నమోదుకు, 9290448524,7799671397 నెంబర్లకు సంప్రదించాలన్నారు

వినాయక మంటపాలకు అనుమతి తీసుకోవాలి : ఎస్ఐ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

వినాయక చవితి పండగ సందర్భంగా మంటపాలు ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని ఎస్ఐ రమేష్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీసు వారి అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాలలో ఎక్కడా కూడా విగ్రహాలు ఏర్పాటు చేయడానికి వీల్లేదని, పోలీస్ స్టేషన్ కు వచ్చి అనుమతి తీసుకోవాలని సూచించారు. **జీవాల పట్ల రక్షణచర్యలు తీసుకోవాలి :** పశువుల యజమానులు వాటి పట్ల రక్షణ చర్యలు తీసుకోవాలి ఎస్ఐ తెలిపారు. అనవసరంగా పశు వులు, పందులు, ఇతర జీవాలను అక్రమంగా వీధుల్లోకి వదలవద్దని, వాటి వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరు వారి పశువుల పట్ల, జీవాల పట్ల తగిన రక్షణ చర్యలను తీసుకోవాలని సూచించారు.

రైతన్న సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రైతుల సమస్యలు పరిష్కరించడమే వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం లక్ష్యమని తహశీల్దార్ రవికుమార్ అన్నారు. మంగళవారం ఉయ్యాల వాడలోని తాహసిల్దార్ కార్యాలయంలో ఆ యన మాట్లాడుతూ మండలంలో 20 గ్రామాలు ఉన్నాయని, ఇప్పటికే ఐదు గ్రామాలలో భూ రీ సర్వే పూర్తయిందన్నారు. ప్రస్తుతం కాకరవాడతో పాటు మరో గ్రామంలో భూ రీ సర్వే జరుగుతుందన్నారు. త్వరలోనే మిగిలిన గ్రామాల్లో కూడా భూ రీ సర్వే చేపట్టి గ్రామాలలో భూ సమస్యలు లేకుండా తమ వంతు కృషి చేస్తామన్నారు. అలాగే కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవాన్నారు.

సంత జుటూరులో రీ సర్వే

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని సంత జూటూరు గ్రామంలో మూడవ విడత భూముల సర్వే మండల సర్వేయర్ సయ్యద్ కలిముల్లా ఆధ్వర్యంలో మంగళవారం ము మ్మరంగా చేపట్టడం జరిగింది. సయ్యద్ కలిముల్లా మాట్లాడుతూ ఇప్పటివరకు 300 ఎకరా లను సర్వే చేయడం జరిగిందని త్వరలోనే మిగతా పొలాలు కూడా సర్వే పూర్తి చేస్తామన్నారు. భూ సర్వే పనులను వేగవంతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సుంకన్న, విలేజ్ సర్వేర్ అరుణ్ కుమార్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ మోసాలపై అప్రమత్తత

ప్రజాశక్తి - బనగానపల్లె

ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం పట్ట ణంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ కర్నూలు వారి అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్డారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ కర్నూలు వారి అధ్వర్యంలో డిఇఎ ఫండ్- రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా, కెనరా బ్యాంకు వారి సౌజన్యంతో జిల్లాలో ఎనిమిది ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలను స్థాపించినట్లు తెలిపారు.కేంద్రాలలో ఇద్దరు కౌన్సిలర్స్ ఉంటారని, వారు వివిధ గ్రామాలలో సామాన్య ప్రజానీకానికి బ్యాంకింగ్ పథకాలపై, సామాజిక భద్రతా పథకాలపై, డిజిటల్ బ్యాంకింగ్పై, ప్రైవేటు ఆర్థిక, ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలపై, రిజర్వ్ బ్యాంక్ అంబుడ్స్మన్పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మూలింటి శేఖర్, బాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.